అలంపూర్ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

● దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



ఆలయంలో పట్టు వస్త్రాలతో మంత్రి కొండా సురేఖ

అలంపూర్, అక్టోబర్ 8 : రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం మంత్రి కొండా సురేఖ అలంపూర్‌లోని జోగుళాంబ బాలబ్ర హ్మేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకు ముందు ఆలయ పాలక మండలి చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డితోపాటు పాలక మండలి సభ్యులు, ఆర్‌జేసీ రామకృష్ణ, ఏసీ శ్రీనివాసరాజు, అసిస్టెంట్ ఏసీ మధునేశ్వర్‌రెడ్డి, ఈవో పురేందర్‌కుమార్ అర్చకులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బాలబ్రహ్మేశ్వరస్వామికి అభిషేకం, అమ్మవారికి అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించగా అర్చకులు ఆశీర్వచనం పలికారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ నిధులచే నిర్మించిన ప్రసాద్ స్కీం పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అనంతరం తెలంగాణ టూరిజం హోటల్లో విలేకరులతో మాట్లాడారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటా యిస్తుందన్నారు. అయితే సినీ నటుడు నాగర్జున పరువు నష్టం దావా వేశారు కదా మీరెలా స్పందిస్తారని ఓ పాత్రికేయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి ఆ విషయం కోర్టులో ఉంది కదా అంటూ మాట దాటవేశారు. అంతకు ముందు హరిత హోటల్లో మంత్రికి కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆమె వెంట మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పేదలకు వరం.. సీఎం సహాయనిధి

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల

గద్వాల, అక్టోబర్ 8: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి వరంలాంటిదని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని తాడిపర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశమయ్యారు.మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీ ర్పును ధిక్కరించిన విధానానికి నిరసనగా.., ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా బుధవారం ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్య క్షు డిగా రాజేందర్ మాదిగ, ఉపాధ్య క్షుడిగా సతీశ్‌మాదిగతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా కో కన్వీనర్ గట్టుస్వామిమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పవన్ కల్యాణ్‌మాదిగ పాల్గొన్నారు.

ప్రసవ సమయంలో జాగ్రత్తలు పాటించాలి

గద్వాల అర్బన్, అక్టోబర్ 8: ఆపరేషన్లు, ప్రసవ సమయాల్లో చాలా జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో సిద్ధప్ప పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కేపీఎన్ దవా ఖానను డీఎం హెచ్‌వో బృందం సభ్యులు తనిఖీ చేశారు. సోమవారం దవాఖానలో ప్రసవ సమయంలో మరణించిన శిశువు మర ణానికి కార ణాలను అడిగి తెలుసుకొని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో దవాఖానలో ఓపీ, ఐపీ, కేస్ షీట్, డిశ్చార్జి, ల్యాబ్ రిపోర్ట్‌లు, మెడికల్ బిల్లులు తదితర విషయాలపై ఆరా తీశారు. పూర్తిస్థాయిలో విచారణ అనంతరం ఒక నివేదికను తయారు చేసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అంద జేయనున్నట్లు తెలిపారు. డీఎం హెచ్‌వో మాట్లాడుతూ.. దవాఖానకు రోగులు వచ్చిన సమయంలో వారికి చికిత్స చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ప్రతి విషయాన్ని పొందుపర్చాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రసూనరాణి, మధుసూదన్‌రెడ్డి, రామాంజనేయులు, నర్సయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన ర్యాలీని జయప్రదం చేద్దాం

● జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులుమాదిగ

తాడిపర్తిలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు మాదిగ

గోపాల్‌పేట, అక్టోబర్ 8: జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు చెన్నకే శవులు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండలంలోని తాడిపర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశమయ్యారు.మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీ ర్పును ధిక్కరించిన విధానానికి నిరసనగా.., ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్త నిరసనలో

14న దిశా సమావేశం

వనపర్తి టౌన్, అక్టోబర్ 8: ఈనెల 14న దిశా సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి తెలిపారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో కలెక్టర్, జిల్లా అధికారులు హాజరవుతారని.. ఆయా శాఖల ద్వారా అమలవుతున్న కేంద్రం పథకాలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చే శారు. అలాగే బుధవారం కలెక్టరేట్‌లో బ తుకమ్మ సంబురాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక, మహిళా సంఘాలు, మెప్మా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మలు సిద్ధం చేసుకుని మధ్యాహ్నం 3గంటల నుంచి సంబురాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
My name before marriage is UMA RANI M, but after my marriage has changed as PALLU GUTTA UMA please accept my name as PALLU GUTTA UMA in passport application.

WANTED
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రోడ్ల మరమ్మతును వేగవంతం చేయాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి
● పీఆర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

వనపర్తి, అక్టోబర్ 8(నమస్తే తెలంగాణ): ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పీఆర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వేగంగ మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్, 15వ ఆర్థిక సంఘం కింద మంజూ ర్తై సబ్‌సెంటర్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదే శించారు. అమ్మ-ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూ ర్తై జీపీ భవనాలను పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. సమీక్షలో జెడ్పీ సీఈవో యాదయ్య, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 8: నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవాకం కలెక్టరేట్‌లో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో పాలమూరు-రంగారెడ్డి, కేఎల్ఐ ఇతర రిజర్వాయర్ల ప్రాజెక్టుల భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికే పీఎన్ పీడీ స్టేజీలో ఉన్నవి, గడువు ముగించేలోగా భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందితో సమీక్షిస్తూ రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. బొల్లారం, గోపాల్‌దిన్నె, బుద్దారం పెద్ద చెరువు భూ సేకరణతోపాటు బండరావిపాకుల నివాస కేంద్రంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధితులకు పునరావాస కేంద్ర సమస్యలు ఉంటే పరిష్కార మార్గాలు అన్వేషించి పరిష్కరించాలని సూచించారు. అవార్డు స్టేజీలో ఉన్నవాటిని వెంటనే అవార్డు పాస్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ అధికారిని ఆదేశించారు. కలెక్టర్ రెవెన్యూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, ఇరి గేషన్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పీఆర్ అధికారి మల్లయ్య పాల్గొన్నారు.

పాఠకులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చే పాఠకులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదే శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి సందర్శించారు. ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమైన గోవర్ధన్‌సాగర్ ముందుగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రంథాలయంలో ఉన్న సదుపాయాలపై సిబ్బందితో ఆరా తీశారు. గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చే పాఠకులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశ